గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు
సంజీ గారుడ పంచ్చపాడి
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అటిమంటిక్ నరముల బలవృద్ధి టానిక్
టిబిలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రంగోమలకు తైలము
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా ?

VISALAANDHRA Phone No 75301

ఉదయం

Regd No. 203

విశాలాంధ్ర

704708

వంపుటి 23 సంచిక 262 | విజయవాడ 19-12-73 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

నేడే ఆఖరిరోజు
పిల్లల పుస్తక ప్రదర్శన
ఎంతో బాగుందని విని రేపు వివరించక్కరలేదు ;
ఈరోజైనా మీ పిల్లలతో వచ్చి చూడండి ;
సాయంత్రం 3 గంటలనుండి
మీ కోసం 10% ప్రత్యేక తగింపు
విశాలాంధ్ర వర్క్ షాప్ హౌస్, విజయవాడ-2 ఫోన్ : 74949

షెడ్యూల్డ్ పథకంపై రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఇదిలోకం

అమూల్ స్ప్రే డబ్బాలు లేవనండి తోయ్ కొనేవాడొస్తాడో, పట్టుకొనే వాడొస్తాడో ఎవరు చెప్పగలరు.

న్యూస్‌ప్రింటు దిగుమతి ఒప్పందాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 18

దీర్ఘకాలిక ప్రాతిపదికపైన ఉన్ను 17ం డాలర్ల చొప్పున న్యూస్‌ప్రింటు సరఫరా చేయడానికి పంపిణీదార తెలుపుతూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించినట్లు పరిశ్రమ వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. డార్జి నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ కెనడా, స్కాండినేవియా, ఉత్తరదార్లతో మూడు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకున్నట్లు శ్రీ మనసింగ్ వర్మ తదితరుల ప్రశ్నలకు మంత్రి సమాధానంగా చెప్పారు. కాని ప్రపంచ వ్యాపితంగా ఏర్పడిన న్యూస్‌ప్రింటు కొరత, అధిక ధరల దృష్ట్యా 1974 లో ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ అధిక ధరలకు, తిరిగి పంప్రతింపులు జరిపి, కాంట్రాక్టులకు తుదిరూపునివ్వవలసి వచ్చిందని కూడా ఆయన చెప్పారు.

పోలియట్ యూనియన్‌తో 1974 జనవరి మే నెలపర్యంత 22 వెల టన్నుల న్యూస్‌ప్రింటు సరఫరాకై ఒక కొత్త కాంట్రాక్టును తుదిరూపునివ్వడానికై సంప్రతింపులు జరుగుతున్నాయి అని అన్నారు.

పచ్చీసు దేండ్లలో కేంద్రపన్నుల్లో రాష్ట్రాలకు రు. 9609 కోట్లు

అరవ ఆర్థికసంఘం సిఫారసులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం: రుణాల తిరిగి చెల్లింపులో కొన్ని రాయితీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రాలకు వాటాగా కేంద్రం పన్నులలో రు 9 609 కోట్లు యివ్వాలిందిగా ఆరవ ఆర్థిక సంఘం చేసిన సూచనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది

అరవ ఫైనాన్స్ కమిషన్ ప్రతిపాదించిన ఆర్థిక వనరుల బదిలీలో ఎన్నులు, ఆదాయపుపన్ను, ఎక్సైజులెవీ, అడిషనల్ ఎక్సైజ్‌డ్యూటీలు, రైల్వే ప్యాసెంజరు టాక్స్, సంపదపన్ను ఎస్టేట్‌డ్యూటీ వగైరాలను చేర్చింది. కార్పొరేట్ టాక్స్‌ను మాత్రం చేర్చలేదు.

ఐదవ ఫైనాన్స్ కమిషన్ సూచించిన రాష్ట్రాలవాటా రు. 6,316 కోట్లు మాత్రమే

పన్నులలో వాటా ఒక్కటే రు 7 099 కోట్లు వుండగా, మిగతా మొత్తం రు 2,010 కోట్లు సహాయక గ్రాంట్లుగా యివ్వబడతాయి

ఐదవ ఫైనాన్స్ కమిషన్ ప్రతిపాదించిన వాటాల వంపిణీ మాత్రం ప్రాపితపిడికపై రాష్ట్రాలకు వచ్చే ప్రణాళికలో రు 6 872 కోట్లు యివ్వవలసి వుంది

కాని కేంద్ర, రాష్ట్ర వాటాల వంపిణీ సూత్రంలో అరవ ఫైనాన్స్ కమిషన్ కొన్ని మార్పులు చేసినందువల్ల, రాష్ట్రాలకు పైవద్దు క్రింద రు 227 కోట్లు అదనంగా లభిస్తుంది

అయితే, నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు యిచ్చిన రు 711 కోట్ల కంటె కొత్తగా సహాయక గ్రాంట్లుగా కొత్తగా యిచ్చే మొత్తం రు 510 కోట్ల గణనీయంగా ఎక్కువేనని చెప్పారు

రుణాల చెల్లింపు

రుణాల చెల్లింపు పద్ధతుల్లో యిచ్చే రాయితీల విషయంలో కమిషన్ చేసిన సూచనను మంత్రివర్గం పూర్తిగా ఆమోదించింది

కమిషన్ చేసిన ప్రతిపాదన, కేంద్రం ఆమోదించిన ప్రతిపాదనల అంతరార్థం రాష్ట్రాలకు యిచ్చిన మొత్తాలను రద్దు చెయ్యడం కాదు. రాష్ట్రాలకు సహాయం లభించవలెనందుకులేదుగా కేంద్రానికి చెల్లించవలసిన మొత్తాలమధ్య వ్యవధిని పెంచడం ద్వారా చెల్లింపు నిబంధనలు సులభతరం చేయబడ్డాయి

విపరీతమైన లోటు ఆర్థిక విధానాలను పూనుకొనుండా, ఐదవ ప్రణాళికాకాలంలో గణనీయమైన స్థాయిలో వనర్లను సమీకరించుకోవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది

కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించవలసిన రుణాల విషయంలో ఏరికోరిన జరవవలసిందిగా కేంద్రప్రభుత్వం ఫైనాన్సు కమిషన్‌ను అడగడం ఇదే ప్రథమం ప్రస్తుతం వున్న రుణాలచెల్లింపు నిబంధనలను మార్చవలసిందిగా రాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతూ వచ్చిన దృష్ట్యా, కేంద్రం ఫైనాన్సు కమిషన్‌కు సైవిధంగా తెలియజేసింది

కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలను అభివృద్ధి పరచేందుకుగాను అవకాశాలపై అరవ ఫైనాన్స్‌కమిషన్ నివేదికలో ఒక ప్రత్యేకమైన అధ్యాయాన్ని చేర్చింది

ఫైనాన్స్ కమిషన్ నివేదిక లోక్‌సభకుసమర్పణ

ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ అరవ ఫైనాన్స్ కమిషన్ నివేదిక కాపీలను నేడు లోక్ సభకు అందచేశారు

ఆంధ్రప్రదేశ్‌కు రు. 776 కోట్లు వాటా

అరవ ఆర్థిక సంఘం సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

అరవ ఆర్థిక సంఘం ప్రణాళికా కాలంలో కేంద్ర పన్నులనుండి రు 776 01 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు లభిస్తాయి

అరవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఫలితంగా ఐదవ సిఫార్సు

అంధ్రప్రదేశ్‌కు లభించే యీ మొత్తంలో రు 410 03 కోట్లు కేంద్రం పన్నులు, సుంకాలలో వాటారూపం రు 215 93 కోట్లు రాష్ట్రాలకు 275 అర్హికర్క్రింద యిచ్చే సహాయక గ్రాంటుద్వారా వుంటాయి

అంధ్రప్రదేశ్‌కు లభించే మొత్తం అన్ని రాష్ట్రాలకు యిచ్చే దానితో పోల్చినప్పుడు 8 08 శాతం వుంటుంది

ఉత్తరప్రదేశ్‌కు అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువగా అంటే రు 1349 00 కోట్లు (14.00 శాతం) తర్వాత బీహార్‌కు 844 కోట్లు (8 49 శాతం) వచ్చిన బెంగాల్‌కు రు 822 93 కోట్లు (8 56 శాతం) అతర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రు 776 01 కోట్లులభిస్తాయి

అన్ని రాష్ట్రాలకు కలిపి మొత్తం రు 2809 61 కోట్లను సహాయకగ్రాంట్లుగా యివ్వటం జరిగింది ఈ గ్రాంట్ల కేటాయింపు సంవత్సరం సంవత్సరానికి మారుతుంది

అస్సాంకు రు 2 4 53 కోట్లు, బీహార్ రు 108 28 కోట్లు, ఆంధ్రప్రదేశ్, రు 160 96 కోట్లు, జమ్మూ, కాశ్మీర్ రు 173 40 కోట్లు కేరళ రు 208 93 కోట్లు మణిపూర్ రు 114.63 కోట్లు, మేఘాలయ రు 74 67 కోట్లు నాగాలాండ్ రు 128 84, కోట్లు ఒరిస్సా రు 304 73 కోట్లు, రాజస్థాన్ రు, 230 53 కోట్లు త్రిపుర రు 112 00 కోట్లు, ఉత్తరప్రదేశ్ రు 198 83కోట్లు, పశ్చిమబెంగాల్ రు 234 86 కోట్లు సహాయక గ్రాంట్‌గా యివ్వాలని కమిషన్ కోరింది

ఈ పద్నాలుగు రాష్ట్రాలకు కేంద్రం పన్నుల కోటాను యిచ్చినప్పుడు ప్రణాళికేతర లోటును పూడ్చుకునేందుకు సహాయక గ్రాంటుగా రు. 2 09 61 కోట్లను యివ్వటం జరుగుతుంది

రాష్ట్రాల వెనకబాటు ఆధారంగా 25 శాతం, జనభా ప్రాతిపదికగా 75 శాతం నిధులను కేటాయించాలని పంపకం నూరించింది ఐదవ ఆర్థిక సంఘం వెనకబాటుతనానికి 20 శాతపు వెయిటేజీ యిచ్చింది

హర్యానా, మహారాష్ట్ర, [illegible] రాష్ట్రాలకు ప్రణాళికేతర లోటు [illegible]

ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక రుణ రాయితి

అరవ ఆర్థిక సంఘం సిఫార్సులప్రకారం రుణాల చెల్లింపు రాయితి ఆంధ్రప్రదేశ్, అస్సాం రాజస్థాన్‌లకు ఎక్కువగా లభిస్తుంది

ఆంధ్రప్రదేశ్‌కు రు 191 20 కోట్లు, అస్సాంకు రు 102 49 కోట్లు రాజస్థాన్‌కు రు. 208 14 కోట్లు రుణ రాయితి లభిస్తుంది

మొత్తం రు 1963 82 కోట్లు రుణ సహాయాన్ని యివ్వాలని ఆర్థిక సంఘం సూచించింది

బీహార్‌కు రు 131.30 కోట్లు, గుజరాత్ రు. 98 20 కోట్లు హర్యానా రు 33.14 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్ రు 3 07 కోట్లు జమ్మూ, కాశ్మీర్ రు 133 43 కోట్లు కర్నాటక రు 127 04 కోట్లు, కేరళ రు 109.77 కోట్లు, మధ్యప్రదేశ్ రు 87 16 కోట్లు మహారాష్ట్ర రు 66 58 కోట్లు, మణిపూర్ రు 10.42 కోట్లు మేఘాలయ రు. 7 64 కోట్లు, ఒరిస్సా రు 107 32 కోట్లు పంజాబ్ రు 1. 18కోట్లు, తమిళనాడు రు 87 05 కోట్లు త్రిపుర రు 14.30 కోట్లు ఉత్తరప్రదేశ్ 100 77కోట్లు పశ్చిమబెంగాల్ రు 143 12 కోట్లు లభిస్తాయి

మెహిత్ సేన్ ప్రసంగం

మార్కిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన

మార్కిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన బ్రిజేష్ పార్టీన, సోషలిజం సాధనకై భారత్ పోరాటం అన్న అంశంపై డిసెంబరు 19 న లేదీ బుధవారం సాయంత్రం అడుగుంటలకు నారాయణగూడా వై ఎం సి ఎ లో శ్రీ మొహిత్ సేన్

న్యూఢిల్లీ డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను పరిరక్షించేందుకు రూపొందించిన షెడ్యూల్డ్ పథకానికి రాజ్యాంగ రక్షణ కల్పించే రాజ్యాంగ (35 వ సవరణ) బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

అన్ని ప్రాంతాలవారికి సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకై పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు వెనకబడిన ప్రాంతాల సమతూక అభివృద్ధికి నిధుల కేటాయింపు

బిల్లుకు అనుకూలంగా 311 ఓట్లు, వ్యతిరేకంగా 8 ఓట్లు వచ్చాయి ఆరుగురు ఓటింగులో పాల్గొనలేదు

ముల్కీ నిబంధనలు రద్దుచేసే మరో బిల్లును కూడా సభ ఆమోదించింది

ఓటింగ్‌కు ముందు బిల్లుపై జరిగిన చర్చకు హోంశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ సమాధానమిస్తూ కొంతమంది సభ్యులు లేవనెత్తిన రాజ్యాంగసంబంధమైన అభ్యంతరాలు అసహజమైనవన్నారు ఈరాజ్యాంగ సవరణబిల్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలప్రాథమిక హక్కులను హరిస్తుందని కొంతమంది సభ్యులు అన్నారు ముల్కీ నిబంధనలు ప్రాథమిక హక్కులను హరించకపోతే యీ బిల్లు ఏ విధంగా ప్రాథమిక హక్కులను హరిస్తుందని ఆయన ప్రశ్నించారు

పెద్ద యెత్తున ఆందోళన జరగటానికి ప్రధాన కారణం తెలంగాణా,ఆంధ్రప్రాంత ప్రజలు వేర్పాటును కోరటం కాదన్నారు గతంలో యిచ్చిన హామీలను సక్రమంగా అమలు పరిచకపోవడం, న్యాయం జరగటంలేదని భావించినందున తెలంగాణా ప్రజలకు అగ్రహం వచ్చింది అదేవిధంగా ఆంధ్ర ప్రాంత ప్రజలు పంచమూర్ల ఎత్తకం క్రింద రాజధానిలో కాకుండా రెండవ తరగతి పౌరుల మవుతామని భావించారు అని శ్రీ దీక్షిత్ పేర్కొన్నారు

రెండు ప్రాంతాల ప్రజలు భావించిన అభ్యంతరాలను తొలగించేందుకు బిల్లు ఉద్దేశించబడింది దన్నారు

రాష్ట్రాన్ని వెంటనే విభజించాలనే కొంతమంది సభ్యుల వాదనను ఆమోదిస్తే అటువంటి డిమాండ్ కర్నాటక తదితర రాష్ట్రాల నుండి కూడా వస్తుందన్నారు

కొనసాగుతున్న మిసహా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు నాయకులు సమగ్రత ఎత్తకం ఎట్ల హర్షం ప్రకటించింది శ్రీ దీక్షిత్ అన్నారు ఆంధ్ర వదేశ్ ప్రజలు అవేదనను, ఆందోళనను అనుభవించారని వారిస్పందన శాంతి కోరుకుంటున్నారని అన్నారు

ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించాలని సభకు శ్రీ దీక్షిత్ విజ్ఞప్తి చేశారు

బిల్లును ఎంపికప్రాయానికి పంపించాలని, పార్లమెంట్ సెలెక్ట్ కమిటీకి పంపించాలని తెలంగాణా ప్రజాసమితి సభ్యులు శ్రీ యస్ బి గిరి ప్రవేశపెట్టిన సవరణలు మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది

క్లాజువారి చర్చ సందర్భంగా సభ మూడు అధికార సవరణలు ఆమోదించింది సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ మధులిమాయే ప్రవేశపెట్టిన అనేక అనధికార సవరణలను తిరస్కరించింది

పంత్ ప్రసంగం

బిల్లుపై జరిగిన చర్చలో ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె సి పంత్ జోక్యం చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలలో క్రింది ఉద్యోగాలు స్థానికులకే లభించాలనే మాతన సూత్రాన్ని గట్టిగా జరిపారు

శ్రీ పంత్ హోంశాఖాసహాయమంత్రిగావున్న సమయంలో షెడ్యూల్డ ఎత్తకంరూపొందించే చర్చలలో కీలక పాత్రను నిర్వహించారు.

స్థానిక ప్రజలకే కొన్ని ఉద్యోగాలను రిజర్వు చేసేందుకు జిల్లాస్థాయిలో యిన్నటికే ఎర్పాట్లుచేయటం జరిగిందని అన్నారు రాజ్యాంగ సవరణబిల్లులో ఏర్పాట్లను చట్ట బద్ధమయిన రక్షణ కల్పిస్తుందన్నారు

స్థానికులకే మొత్తం ఉద్యోగాలు రిజర్వు చేయడం జరుగుతుందని యీ బిల్లు ఉద్దేశం కాదన్నారు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జరిపేలకు కూడా బిల్లు అవకాశం కల్పిస్తుందని శ్రీ పంత్ తెల్పారు

ప్రాంతీయ అసహనాలను తొలగించేందుకు బిల్లు దోహదం చేస్తుందని వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి అవసరమయిన అభికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నాయని తెల్పారు

ఆంధ్రప్రదేశ్ విభజన దేశంలోని యితర ప్రాంతాలకు కూడా అటువంటి ఆందోళనకు దోహదం చేస్తుం దన్నారు

బిల్లుప్రతిపాదించటానికి ప్రారంభంలో శ్రీ యస్ బి గిరి, శ్రీ మధులిమాయేలు అభ్యంతరాలు చెప్పారు అయితే డిప్యూటీ స్పీకర్ శ్రీ జి జి స్వెల్ అభ్యంతరాలను త్రోసిపుచ్చుతూ సభ్యులు చర్చ సందర్భంగా ఆ అంశాలను ప్రస్తావించవచ్చన్నారు

చర్చలో మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ వి నర్సింహారెడ్డి పాల్గొంటూ బిల్లు హర్షం ప్రకటించాడు అయితే ముల్కీ నిబంధనలలోని కొన్ని అంశాలు ప్రస్తుత బిల్లుకోసం వుండటం నివారకమన్నారు

కాంగ్రెసుసభ్యులు శ్రీ వెంకటరుద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద యెత్తున సహాయంచేయాలని కోరారు ఈ సందర్భంగా రాయలసీమను విర్లక్ష్యం చేయటాన్ని ఆయన ప్రస్తావించారు సమైక్య రాష్ట్రంలోనే వెనుకబడిన వర్గాల ప్రాంతాల ప్రయోజనాలు రక్షింపబడతాయన్నారు

జనసంఘ ఎమ్మెల్యే శ్రీ జగన్నాథరావు జోషి మాట్లాడుతూ బిల్లు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు రెండింటిని సంతృప్తి పరచడన్నారు తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని కనుక్కునేందుకు అభిప్రాయ సేకరణ చేయాలని సంతోషయిన్నారు

ప్రభుత్వోద్యోగాలకై వేర్పాటుఆందోళనలు

తిరుపతిలో శ్రీ వెంగళరావు విమర్శ

తిరుపతి, డిసెంబరు 18 పత్యేకం శ్రీ వి. [illegible] సుబ్బరామరెడ్డి, [illegible]

కేవలం వెయ్యి ప్రభుత్వ ఉద్యోగాల వట్టణంలోని సంపన్నులంతా ముఖ్యమంత్రి కోసం మ్పేటు ఆందోళన చెద్దపుత్తన పూలదండతో ముంచెత్తారు

ఇక్కడ కళాశాల భవన నిర్మాణానికి సాయనదాలి శ్రీ మాధవరావు కోరారు. మహామండలిశేకం ఉత్సవాలు విజయవంతం చేయడానికి వెంగళరావు తోడ్పాటు కావాలన్నారు

త్వాత మల్కీ దేవాలయదర్శనం చేసుకుంటానని వెంగళరావు చెప్పారు. కళాశాల విషయం పరిశీలించగలమన్నారు. ప్రస్తుత గ్రామపేర క్షణా శ్రేణిలో కళాశాల నెలకొల్పాలని శ్రీసుబ్బరామరెడ్డిసూచించారు.

ముజఫర్ అహ్మద్‌స్మృతి

కలకత్తా, డిసెంబరు 18

మార్క్సిస్టుపార్టీ అగ్ర నాయకులలో ఒకరైన ముజఫర్ అహ్మద్ నేటి ఉదయం ఇక్కడ మరణించారు

ఆయన వయసు 85 సంవత్సరాలు. చాలకాలంగా జబ్బుతో బాధపడుతున్నారు. గత ఏ ప్రిల్‌లో న్యుమోనియాతో చేరారు.

భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఆయన ఒకరు సాంద్రీకరణలో 1889 ఆగస్టులో ఆయనజన్మించారు 1920వ సంవత్సరంలో వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ నిర్మాతలలో ఒకరు 1928 29 లో ఎ ఐ టి యు సి ఆపార్యక్షులు 1946 లో అఖిలభారత కిసాన్ సభ అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు.

1918 1929 లో బ్రిటిష్ అమలు వివాదం తర్వాత 1924 కాన్పూరు కమ్యూనిస్టు కుట్రకేసులో జైలుకు వెళ్ళారు. ముజఫర్ ఒక యావజ్జీవ కారాగార శిక్ష పడింది అప్పీలుపై అది మూడేళ్ళ కఠిన శిక్షకు తగ్గింది స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసు ప్రభుత్వం అయనను మూడేళ్ళకు పైగా నిర్బంధించింది.

1920 లో ఆయన ప్రఖ్యాత బెంగాలీ అభ్యుదయ కవి నజ్రుల్ ఇస్లామ్‌తో కలిసి నవయుగ పత్రికకు సంపాదకత్వం వహించారు. తర్వాత వర్కర్స్ అండ్ పెజెంట్స్‌పార్టీ పత్రికలు లంగర్ గణవాణి నడిపారు.

బెంగాల్ రైతు సమస్యలపై గ్రంథాలు రాశారు ఇంకా కవి నజ్రుల్ ఇస్లాం తొలి కాలపు కమ్యూనిస్టుపార్టీ ఏర్పడిన సంవత్సరాలు, 1921 లో "భారత కమ్యూనిస్టుపార్టీ-విదేశాలలో ఏర్పాటు" అదే తరగ్రంథాలు రాశారు

పార్టీ చీలిక తర్వాత మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఎన్నికయ్యారు

లోక్‌సభ శ్రద్ధాంజలి

ముజఫర్ అహ్మద్ కు శ్రద్ధాంజలి పలికిన లోక్‌సభ నేడు కొంతసేపు మౌనం పాటించింది

ముజఫర్ అహ్మద్ అడ్డుపడిన వారికి తన కోసం కృషి చేశారు ఆయన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు. సాహితీపరుడు అయిన మంచంతో దేశం ఒక అగ్ర నాయకుణ్ణి కోల్పోయింది" అని స్పీకర్ శ్రీ ధిల్లాన్ అన్నారు

బొంబాయిలో

బంద్ సందర్భంగా హింసాయుత ఘటనలు

అయిదు చోట్ల సబర్బన్ రైళ్ళపై దాడులు, ఒకచోట పోలీసు కాల్పులు

బొంబాయి, డిసెంబరు 18

మహారాష్ట్ర కర్నాటక సరిహద్దు వివాదాన్ని తమపట్టిన బొంబాయి బంద్ హింసాయుతరూపం ధరించింది రైళ్ళ రాకపోకలు నిలుపుచేసే పేరుతో కొంతమంది దుండగులు ఎలక్ట్రిక్ రైల్వే కోచ్‌లను తగులబెట్టేందుకు 5 చోట్ల ప్రయత్నించారు

ఉత్తర బొంబాయిలోని ఎనిపాల్లె రైల్వే స్టేషన్‌పై కొంతమంది రాడి చేయటంతో రైల్వే రక్షణదళానికి చెందిన ఒక సైనికుడు కాల్పులు జరిపాడు కాల్పులలో ఒకరు గాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి

దహనకాండ హింసాయుత చర్యలు ప్రారంభం కావటంతో సెంట్రల్, ఎక్కువ రైల్వే అధికారులు సబర్బన్ రైళ్ళను రద్దు చేశారు

ఎక్కువ రైల్వేలో ఒక మూడవ తరగతి రైలు లోగికి కొంతమంది దుండగులు విప్పు పెట్టారు మంటలనుంచి తప్పించుకునేందుకు పెట్టెలో నుంచి బైటకు దూకిన ఒక వ్యక్తి గాయపడ్డాడు

వివిధ ప్రాంతాలలో 3 సబర్బన్ రైళ్ళపై దాడులు జరిగినట్లు అధికారులు చెప్పారు

బంద్ పిలుపును బి పి సి ఐ జనసంఘ్, సోషలిస్టుపార్టీలు కూడా బలపరచాయి

రైళ్ళ రాకపోకలను ఎందుకు చేసే పేరుతో రెండు రైల్వే కోచ్‌లను ఆందోళనాకారులు దగ్ధం చేశారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒక హోటల్‌ను దగ్ధం చేసేందుకు జరిపిన యత్నాలను పోలీసు [illegible]

ఎరువుల ఫ్యాక్టరీలకు జపాన్ సాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ధరలతో ప్రభుత్వరంగంలో నెలకొల్పబడనున్న మూడు ఎరువుల ఫ్యాక్టరీల కయ్యే విదేశీ మారక ద్రవ్య వ్యయంలో రు 98 7 కోట్ల మొత్తం భరించేందుకు జపాన్ తన సంసిద్ధతను తెలిపింది

ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ తెలియచేశారు

ఇదే విషయాన్ని లోక్‌సభలో పెట్రోలియం రసాయనాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పానపాకా [illegible] తెలియచేశారు

అయిదవ ప్రణాళికలో

సింగరేణి గనుల్లో ఉత్పత్తి లక్ష్యం 120 లక్షలటన్నులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

5 వ ప్రణాళికలో సింగరేణి కాలరీస్ ఉత్పత్తి ప్రస్తుత 97 లక్షల 60 వేల టన్నుల నుండి 1 కోటి 20 లక్షల టన్నులకు పెరుగుతుంది

దీనికి రు 60 కోట్లు ఖర్చవుతుంది కాలరీస్ విస్తరణ, దానికి రు 32 కోట్లు ఆర్థికసాయం చేసే పథకాన్ని కేంద్రమంత్రి వర్గం నేడు ఆమోదించింది దీ దాపు రు 27 కోట్లు రుణాలుగా మిగతా మొత్తం షేరు పెట్టుబడిగా ఇవ్వబడుతుంది

సింగరేణి కాలరీస్‌కు అంతరంగిక వనరులద్వారా రు 13కోట్లు లభిస్తుంది మిగతా మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది

షేరు పెట్టుబడిని 49 శాతం నుండి 50 శాతానికి పెంచాలని ఒక సూచన వచ్చింది కాని దీనివల్ల లాభం ఏమీ లేదని ఉక్కు గనుల మంత్రిత్వశాఖ భావిస్తోంది

భారత సేవక్ సమాజ్

భారత సేవక్ సమాజ్ వ్యవహారంలో కపూర్ కమిటీ నివేదికను మంత్రిమండలి పరిశీలించింది తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆ యా మంత్రిత్వశాఖలను కోరింది

న్యాయమూర్తి కపూర్ నాయకత్వాన ఉన్న కమిటీకి ఈ నివేదికను ఆరునెలల్లో ఇవ్వాలని చెప్పగా రెండున్నర సంవత్సరాలు జాప్యం చేసింది

అన్ని సమస్యల పరిష్కారం తర్వాతనే

భారత్, పాక్ దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ముఖ్య విషయాలు పరిష్కారం కాకముందే పాకిస్తాన్‌తో భారత్ దౌత్య సంబంధాలు ప్రారంభించబడుతుంటే లోటు పాట్లను పైకి కప్పిపెట్టడమేనని భారత్ భావిస్తోంది

విదేశాంగశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం నేడిక్కడ జరిగిన 150వ సమావేశంలో ఈ అభిప్రాయం వ్యక్తమయింది భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రధాన భుట్టో కాలాగా ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రస్తావన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చింది.

రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలకు భారత్ సాధ్యమైనదంతా చేసింది ఈ విషయమై భారత్ తీసుకున్న ప్రతి చర్యలో ప్రధాని శ్రీమతి గాంధీ సాహసాన్ని, దూర దృష్టిని ప్రదర్శించారని సభ్యులు అభిప్రాయపడ్డారు

ఇటీవల బోలియట్, ఆస్ట్రేలియా నాయకులు బ్రెజ్నెవ్ హువాక్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఎర్యటనలు ఎత్తి చూపినట్లు ఇండోనేషియా జనీవా శాంతి మహాసభ అనుకూలాలను కూడా సమావేశం చర్చించింది

మూడో సమస్యపై సమగ్రచర్చ జరిగింది ఈ అంశాన్ని సంప్రతింపుల సంఘం విరంతరం పరిశీలిస్తూ వుంటుందని అధికారవర్గాల కథనం.

ఆసియా భద్రత

ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థకు సంబంధించి భారత్-సోవియట్ సంయుక్త ప్రకటనకోసం వున్నట్లుగా ఆ భావనపై బ్రెజ్నెవ్ ఎర్యటన సందర్భంగా సమగ్రమైన చర్చ యయింది

ఆదాయపు పన్ను బకాయిల రద్దు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

బకాయిలు రాబట్టడాని కిసాధ్యమనే సందర్భాలలో మాత్రమే ఆదాయపు పన్నులను రద్దుచేయడం జరుగుతుందని నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ గణేష్ తెలియచేశారు.

ఎథెన్స్ డిసెంబరు 18

నిన్న లప్పాన్సా జెట్ లైనర్‌ను మళ్ళించిన ఉగ్రవాదులు నేటి ఉదయం ఎథెన్సులోని కోపెన్ హేగన్ మరొక నలుగురు విడుదలకు వంపవలెనని ఎయిర్ లైన్స్ ప్రతినిధి తెలియచేశారు.

విశాలాంధ్ర

1973 డిసెంబరు 19 బుధవారం

బొగ్గుకొరత : పుగాకు రైతుల ఆందోళన

బొగ్గు కొరత మూలంగా పుగాకు రైతాంగం పడుతున్న యిబ్బందులు, యనుయాతనలు చూస్తే వాణిజ్య పంటలను పండించే రైతులపట్ల ప్రభుత్వం వహిస్తున్న శ్రద్ధ యెమిటో, యిస్తున్న ప్రోత్సాహం ఎలాంటిదో స్పష్టంగా అర్థం అవుతుంది

వర్జీనియా పుగాకు పంట విస్తీర్ణం ప్రతి సంవత్సరం పెరుగుతున్న విషయం ప్రభుత్వ లెక్కలలో నేవుంది రాష్ట్రంలో దాదాపు 30 వేల బ్యారన్లు వున్నాయి పుగాకు "క్యూరింగు"కు సాలీనా 15 వేల వ్యాగన్ల బొగ్గు కావాల్సి వుంటుంది కానీ ఈ సంవత్సరం రైతులకు మూడోవంతు బొగ్గుకూడా లభించ లేదు ధరకూడా మండిపోతున్నది అనేకమంది రైతులు రాసుగుండం, కొత్తిగూడెం బొగ్గు గనులవరకు వెళ్ళి ఆశోపహతులై వచ్చారంటే బొగ్గు కొరత ఎంత తీవ్రంగావుందో తెలుస్తుంది బొగ్గు గని అధికారులుగానీ, బొగ్గు రవాణాకు వ్యాగన్లసరఫరా విషయంలో రైల్వే అధికారులుగానీ ఏమాత్రం సహకరించడం లేదు

డబ్బు చెల్లించిన ఒకటిన్నర మాసాల తర్వాతనే బొగ్గు సరఫరా చేస్తామని గని అధికార్లు అంటారు అలా యిచ్చేబొగ్గును తీసుకెళ్ళటానికి వ్యాగన్లు సరఫరా చేయబోయని రైల్వే అధికార్లు అంటున్నారు పైగా బొగ్గు డీలర్లకు మంచిబొగ్గు, రైతులకు నాసిరకం బొగ్గు సరఫరాచేస్తూ వివక్షత కూడా ప్రదర్శిస్తున్నారు బొగ్గు రవాణాకు కేటాయించిన వ్యాగన్లను రైల్వేశాఖ ఇతరత్రా వినియోగానికి రైల్వే అధికారులు పూనుకుంటున్నారు ఈ అధికారుల చర్యలు గోరుచుట్టుమీద రోకటిపోటు గాక మరేమిటి? అత్యంత కీలక సమయాల్లో తమ అస్తవ్యస్త చర్యల మూలంగా పుగాకురైతు ఎంత ఆందోళన చెందుతున్నాడో, ఆవేదన పడుతున్నాడో అర్థం చేసుకొన్న అధికారులు యిలాంటి ముందుచూపులేని పనులకు పాల్పడరు బొగ్గుధర యిబ్బడి ముబ్బడిఅయ్యే పరిస్థితులను కలించరు బొగ్గుకోసం మధ్యప్రదేశ్ లాంటి దూర రాష్ట్రాలకు రైతులు వెళ్ళవలసిన దుస్థితి తెచ్చి పెట్టరు.

పచ్చి ఆకు కొట్టిన తరువాత ఒక్క రోజు అయినా క్యూరింగులో ఆలస్యం జరిగితే సంభవించే నష్టం అంతాయింతా కాదు ఇతర వాణిజ్య పంటలకు పుగాకుకు వున్న తేడా యిదే

బొగ్గు కొరతకు గనుల శాఖ కారణమా, రైల్వే శాఖ కారణమా అన్న మీమాంసలో పుణ్యకాలం కాస్తా గడిచిపోక ముందే సాలీనా 50 కోట్ల విదేశీ మారక ద్రవ్యంతోపాటు 150 కోట్ల రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని సంపాయించే యీ వాణిజ్య పంట పట్ల ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొని రైతులకు సకాలంలో సక్రమమైనధరకు బొగ్గు సరఫరాచేయాలి

ఐదవ ప్రణాళికపై మిన్హాస్ వైఖరి ఖండన

రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశంలో ప్రణాళికా మంత్రి ధార్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రణాళికా పంథాలో మౌలికమైన మార్పు అవసరమనే అభిప్రాయానికి వ్యతిరేకంగా ఐదవ ప్రణాళిక విప్పుడిగా సుందరాలని వాదించే ఒకే ఒక వ్యక్తి కి వాదనను ప్రణాళికామంత్రి శ్రీడి పి ధార్ నేడు తీవ్రంగా విమర్శించారు

రాష్ట్ర కార్మిక మంత్రుల చివరి సమావేశంలో ధార్ ప్రసంగిస్తూ ప్రణాళికా పంథాలోని అత్యధిక సంఖ్యాక సమస్యల తీవ్రతను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదా? అని ఆయన ప్రశ్నించారు

పంథవర్జ ప్రణాళికలో వార్షిక అభివృద్ధి రేటు 5.5 శాతం కంటే తక్కువ వుండాలని వారించి ఆ అభిప్రాయభేదాల కారణంగానే శ్రీమతి యస్ మిన్హాస్ ప్రణాళికా పంథ పట్ల వ్యతిరేకతకు రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే

కనీస అభివృద్ధి రేటు తప్పనిసరిగా 5.5 శాతం లక్ష్యంగా వుండాలని యిటీవల జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ధార్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వాక్కు చెప్పడంద్వారా మిన్హాస్ వాదనను త్రోసిపుచ్చినప్పటికి, నేడు ప్రణాళికా మంత్రి తన ప్రసంగంలో పేరు పెట్టకుండానే మిన్హాస్ వాదనను మరింత తీవ్రంగా విమర్శించారు. అంతేకాక, మిన్హాస్ వాదనను గుర్తిగా ఖండిస్తూ కొన్ని ఎత్తిపొడుపులు చేసిన ప్రకటనలను కొన్ని వరుసలు తెలిపిన అభిప్రాయాలను ఆయన చూచాయగా అన్నారు

ప్రణాళికను వాయిదా వెయ్యాలనీ, లేదా ప్రణాళిక చిన్నదిగా వుండాలని యిచ్చే సలహాలు విరాళకోకూడిన సలహాలుగా పరిగణించినట్లయితే ఆర్థికవిషయాల్లో తగినంతవిజ్ఞత అట్టివారిలో లోపించిందని ధార్ అన్నారు

అత్యవసర పనులను ఎక్కువగా లభించే అట్లు చెయ్యడం తక్షణావసరమనీ, అభివృద్ధి చెందుతున్న జనాభా అవసరాలదృష్ట్యా, వార్షిక అర్థికాభివృద్ధి రేటు 5.5 శాతం నిర్ణయించడంవల్ల అవసర సరుకులు ఉత్పత్తి చేయడం సాధ్యమౌతుందని అన్నారు

మిన్హాస్ వాదనలో గర్భితమైవున్న చిన్న ప్రణాళికపేరుతో, పారిశ్రామికీకరణను వాయిదావెయ్యడం అంటే దేశభవిష్యత్తుకు వినాశకరమని ధార్ ఖండించారు. స్వయం పాయానికి పారిశ్రామికీకరణకు పరస్పర సంబంధం కలదనీ త్వరితగతిని పారిశ్రామికీకరణ చెయ్యవిదే వ్యవసాయం అభివృద్ధికరం కాదని అన్నారు

వర్గీకరణలో ఎలాంటిసమయ పరుకులు తక్కెర బట్టలు, వనస్పతి తైలాలవంటి వాటి ఉత్పత్తికి ప్రాధాన్యత యివ్వాలని చెప్పారు. ద్వితీయ ప్రణాళిక దూరదృష్టితో కూడివుండాలని వండెట్ నెహ్రూ అన్నారనీ అది అవాస్తవికంగా వుందని ఎంతో మంది గగ్గోలు చేసినప్పటికి ఆ ప్రణాళిక లేకపోతే భారతదేశ పారిశ్రామికీకరణకు ప్రాతిపదికే ఏర్పడివుండేదికాదని ధార్ ఈ సందర్భంగా తెలియజేశారు

జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకీభవించిన కార్యాంశాలు త్వరలోనే అమలుకు తెలియజేస్తానని పేనేజరు హామీ యిచ్చారు

ప్రసంగానికి ముందు జరిగిన సభలో డివిజనల్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి సర్వయ్య కార్మిక సమస్యలను ఎత్తిచూపారు

ఒంగోలులో

ఆర్.టి.సి సిబ్బంది ప్రదర్శనలు

విజయవాడ, డిసెంబరు 17

ఆర్ టి సి ఎంప్లాయీస్ కేంద్ర యూనియన్ ఏలూరు నమునరించి కృష్ణా డివిజన్ లోని అన్ని యూనిట్లలో ఆర్ టి సి కార్మికులు ప్రదర్శనలుజరిపి ఆయా అధికారులకు మెమోరాండాలు అందజేశారు

కార్పొరేషన్ జనరల్ పేనేజర్‌కు పెద్ద గ్రామం పంపారు

విజయవాడ రన్నింగ్, పెయింటెనెన్సు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాలకు చెందిన దాదాపు 300 మంది కార్మికులు బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని డివిజనల్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు

బ్రాంచి కార్యదర్శి శ్రీ వి వెంకయ్య నాయకత్వాన ప్రతినిధివర్గం డివిజనల్ పేనేజర్‌కు తీర్మానం ప్రతిని అందజేశారు

అ తరువాత సభ జరిగింది

రీజినల్ వర్క్షాపు ఎల్ స్టోర్సు యూనిట్లకు చెందిన కార్మికులు 300 మంది వర్క్స్ పేనేజర్, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు కార్యాలయాలముందు ప్రదర్శన జరిపారు

ప్రదర్శనకు బ్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ కె జి కృష్ణమోహన్, వర్క్షాపు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్ దుర్గారావు, స్టోర్సు కమిటీ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు, కేంద్ర అర్బన్ జోనింగ్ కార్యదర్శి శ్రీ తులసాని బాబాజీ నాయకత్వం వహించారు

అ తరువాత అధికారులకు తీర్మానాల కాపీలను అందజేశారు

పైర్-రిక్రీడింగ్ షాప్ యూనిట్ కార్మికులు 50 మంది యూనిట్ కార్యదర్శి శ్రీ డి రామచంద్రరావు నాయకత్వాన ప్రదర్శన జరిపి అధికారులకు తీర్మాన కాపీలను అందజేశారు

గుడివాడ డిపోలో

గుడివాడ డిపోకు చెందిన దాదాపు 100 మంది కార్మికులు డిపో పేనేజరు కార్యాలయంముందు ప్రదర్శన జరిపారు

బ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీ ఎ టి జోసెఫ్ డిపో కార్యదర్శి శ్రీ పొట్లూరి సుబ్బారావు ప్రదర్శనకు నాయకత్వం వహించారు

గుంటూరులో ఆర్. టి. సి కార్మికుల కోర్కెల దినం

గుంటూరు, డిసెంబర్ 17

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం పెంచాలని డిమాండు చేస్తూ నేటిమధ్యాహ్నం ఆర్ టి సి కార్మికులు డివిజనల్ పేనేజర్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు

ప్రదర్శన అనంతరం బస్సు స్టాండులో బ్రాంచి కార్యదర్శి శ్రీ కె దేవయ్య అధ్యక్షతన సభ జరిగింది

సభలో బ్రాంచియూనియన్ సహాయకార్యదర్శి శ్రీ యం సూర్యనారాయణ కృష్ణా బ్రాంచి ట్రెజరర్ శ్రీ ప్రసాద్, గుంటూరు ఒకటవ డిపో సెయింటెనెన్సు బ్రాంచి కార్యదర్శి శ్రీ లింగాల వెంకటేశ్వరరావు, రెండవ డిపో కార్యదర్శి శ్రీ ఎస్ వి రావు ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ మస్తాన్‌రావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది

సర్వరావుపేటలో

సర్వరావుపేట ఆర్ టి సి డిపో కార్మికులు దాదాపు 400 మంది నేడు డిపో పేనేజర్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిగాయి

చీరాలలో

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు నేడు చీరాల ఆర్ టి సి డిపో కార్మికులు కోర్కెల దినం జరిపారు కార్మికులు ప్రదర్శన, బహిరంగసభ జరిపారు

రేపల్లెలో

రేపల్లె, డిసెంబరు 17

ప్రదేశ్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ఆదేశానుసారం నేడు ఆర్ టి సి కార్మికులు ప్రదర్శన జరిపారు

ఒంగోలులో

ఒంగోలు ఆర్ టి సి డిపో కార్మికులు నేడు ప్రదర్శన జరిపారు ఆర్. టి సి రిస్ట్రక్చరింగ్ పేనేజరు డివిజనల్ పేనేజర్లకు కార్మికులు మెమోరాండాలు అందజేశారు మెమోరాండాలలో అంశాలను పై అధికారులకు తెలియజేస్తానని పేనేజరు హామీ యిచ్చారు

ప్రదర్శనకు ముందు జరిగిన సభలో డివిజనల్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆర్ కె మూర్తి కార్మిక సమస్యలను ఎత్తిచూపారు

సర్వాపురంలో

ఎర్రమోదారపేట్లా సర్వాపురం ఆర్ టి సి డిపో కార్మికులు రాష్ట్ర ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ పిలుపుమేరకు నేడు కోర్కెల దినాన్ని పాటించారు

సాయంత్రం కార్మిక గుండంలు ప్రదర్శన జరిగారు

సాయంత్రం ఆయగంలకు ఆర్ టి సి బస్ స్టాండులో మోగల్తూరు సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

సభలో ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం వి యస్ శాస్త్రి, కానసనమ్మలు శ్రీ వంకా సత్యనారాయణలు ప్రసంగించారు

కార్మికుల కోర్కెలను వెంటనే తీర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ సభ తీర్మానాన్ని ఆమోదించింది.

కొత్తగూడెంలో

కొత్తగూడెం ఆర్ టి సి డిపో ఉద్యోగుల డిపో మేనేజరు కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు తమ కోర్కెలతో కూడిన మెమోరాండాలను ప్రదర్శనలు డిపో మేనేజరుకు అందజేశారు

ప్రదర్శనల మధ్యేకంచి వరంగల్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి సర్వయ్య సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వి కృష్ణమూర్తి డిపో కార్యదర్శి శ్రీ సర్వారెడ్డి ప్రసంగించారు

గుంతకల్ రైల్వే కార్మిక ఆందోళన విరమణ

గుంతకల్, డిసెంబరు 18

తమ సమస్యల పరిష్కారానికి డివిజనల్ అధికారులు డి పి ఓ కార్మిక వ్యతిరేక ధోరణికి నిరసనగా గుంతకల్ రైల్వే లేబర్ యూనియన్ కార్మికుల నిరాహార దీక్షలు శనివారం ముగిశాయి

దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ సమ్మెరవం యిచ్చడంతో శ్రీయుతులు కె తిమ్మప్ప, పాలికి ఆంజనేయ్యు వెంకటరామన్, యం గోవిందస్వామి నిరాహారదీక్ష విరమించారు

అనంతరం అక్కడ జరిగిన సభలో శ్రీ జోస్యభట్ల, యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ సి నారాయణస్వామి ప్రసంగించారు. వర్షం కురుస్తున్నప్పటికీ కార్మికులంతా సభ చివరి వరకు ఉన్నారు.

రత్నసభాపతికి ఆహ్వానం

ఢిల్లీకి రావాల్సిందిగా

న్యూఢిల్లీ, డిసెంబరు 17

లోక్ సిబ్బంది సమ్మెను పరిష్కరించేందుకు తక్షణకై తక్షణమే ఢిల్లీ కి రావలసిందిగా అఖిలభారత లోక్ రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యం రత్నసభాపతికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె వి రఘుమానారెడ్డి నేడు ఒక టెలిగ్రామ్ పంపారు.

లాభాలను తరలిస్తున్న విదేశీ మందుల కంపెనీలు

రాజ్యసభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ డిసెంబరు 17

కొద్దిపాటి పెట్టుబడులతో దేశంలోవున్న విదేశీ మందుల కంపెనీలు ఆర్జిస్తున్న అపార లాభాలను విదేశాలకు తరలించడాన్ని నిలుపుచేయడానికి ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు డిమాండుచేశారు

విదేశీకంపెనీల ఈక్విటీ పెట్టుబడులపై మొత్తం లాభాలు 15 శాతంకన్నా అనుమతించరాదని ఎక్స్‌పర్ట్సు కమిటీ సిఫార్సు చేసిందా అని శ్రీయుతులు నిరేన్ ఘోష్, ఎ జి కులకర్ణి, శ్యామ్‌లాల్ గుప్తా, కె పి ఉన్నికృష్ణన్ మినహా ప్రభృతులు అడిగారు

ఈ కమిటీ సిఫార్సులు యింకా ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ డి కె బరువా తెలియచేశారు

ప్రజా ప్రయోజనాన దృష్ట్యా ఆ కమిటీకి వివేదికలోని అంశాలను తెలపడానికి ఆయన నిరాకరించారు

ఫిలిం పరిశమ జాతీయం అవసరం

'స్వయంవరం' దర్శకులు శ్రీ గోపాలకృష్ణన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రస్తుతం సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సినిమా పరిశ్రమను వెంటనే జాతీయం చేయడమొక్కటే మార్గమని స్వయంవరం మళయాళ చిత్ర దర్శకుడు, జాతీయ అవార్డు గ్రహీత శ్రీ ఎ. గోపాలకృష్ణన్ నేడిక్కడ అన్నారు

యు ఎస్. ఐ విలేకరికిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చలనచిత్రరంగంలో వ్యక్తిగత శక్తుల దరి జణ్ణి ఎదుర్కొంటున్నదని అర్థిక సమస్య ఇది పరిష్కారం కావాలంటే పరిశ్రమను జాతీయం చేయాలని ఆయన అన్నారు

అయితే జాతీయం చేయకపోతే మార్గమైన ప్రతిఘటన ప్రతిబంధకం కారాదని ఆయన అన్నారు

ప్రస్తుతం అనేక నిర్బంధాలతోపాటు దర్శకులు ఎన్ని చేయాల్సి వస్తుంది

ముఖ్యంగా ఆర్థికసమస్య పెరుగుతూ వస్తోంది. ఇప్పటికి లోపరిచడం ఎన్ని కళాకారులు, సంగీతకారులు థియేటర్ యజమానులకు సంబంధించిన అనేక సమస్యలు దరి కుదు ఎదుర్కోవాల్సి వస్తున్నదని అన్నారు

సర్వరీతుల జాతీయం చేయడం జరిగితే సంగీతకారుల పాత్ర రంగంనుండి తొలగిపోతుందని అన్నారు

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

ధార్వార్ సమీపంలో

హుబ్లీ, డిసెంబరు 18

హుబ్లీ - ధార్వార్ సెక్షన్‌లో ధార్వార్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఒక గూడ్సు రైలు, 40 వ్యాగన్లు పట్టాలు తప్పిపోయాయి

ఎవ్వరికీ ఎటువంటి గాయాలు లేవు ఎంతమేరకు ఆస్తి నష్టం జరిగిందో తెలియవలసి వుంది

ఎలక్ట్రిక్ లోకోమోటివ్ ఇంజిన్ కూడా పట్టాలు తప్పిపోయిం

సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్

2A/3, కుందన్ మాన్షన్, అసఫాలీ రోడ్, న్యూఢిల్లీ-110001

(కార్మిక, పునరావాస మంత్రిత్వము)

కార్మిక, ఉపాధి శాఖ

అడ్వర్టయిజ్‌మెంటు నెం 26/73 సమీపంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో ఎక్కడైతే లేదా రిజిస్టరయ్యారో లేదా రిజిస్టరు చేయించుకున్నారో అక్కడ లభ్యమయ్యే కాపీ చేయబడిన నిర్దేశిత నమూనా పారాలలో ఈ క్రింద ఉదహరింపబడిన పోస్టులకు 31-12-1973 లోగా అప్లికేషన్లు కోరబడుచున్నవి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారాకాకుండా అందిన దరఖాస్తులు స్వీకరింపబడవు ప్రభుత్వోద్యోగాల్లోవున్నవారు ఆయా నిర్దేశిత పద్ధతుల్లో సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, 2A/3, కుందన్‌మాన్షన్, అసఫాలీరోడ్, న్యూఢిల్లీ-110001 కి దరఖాస్తు పెట్టుకోవాలి ఈ విషయమై అడ్వాన్సు కాపీలుగాని, ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలుగాని అనుమతింపబడవు కేంద్ర ప్రభుత్వ సంస్థలచే ఇంటర్వ్యూకై ఎంపికబడిన షెడ్యూల్డు కులాలు/తెగల అభ్యర్థులకు నిబంధనలమేరకు ప్రయాణపుభత్యం చెల్లింపబడును ఈ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితికూడా 5 ఏండ్లు సడలింపబడును మాజీ సైనికోద్యోగులు వగైరాలకు నిబంధనల్లో పేర్కొన్న ప్రకారం సడలింపు వుంటుంది. ప్రతిపోస్టుకూ అడ్వర్టయిజుమెంటు నెంబరు పోస్టు సీరియల్ నెంబరు ఉదహరిస్తూ విడివిడిగా దరఖాస్తులు పెట్టుకోవాలి అన్ని విధాలా అర్హతలు లేనివారు దరఖాస్తులు పెట్టుకోరాదు.

ఫిలింస్ డివిజన్, బొంబాయి

1 ఇద్దరు ఫిలిం చెకర్స్: (ఒకటి షెడ్యూల్డు కులాలు ఒకటి షెడ్యూల్డు తెగలకు) వేతనం రు 9-110 వయస్సు 25 సంవత్సరాలు అర్హతలు (1) మిడిల్ స్కూలు స్టాండర్డు పాసై అయి వుండాలి (2) ఫిలిం చెకింగ్ పనిలో అనుభవం

లీగల్ ఎఫెయిర్స్ శాఖ, న్యూఢిల్లీ

2 ఇద్దరు కోర్టు క్లర్కులు (షెడ్యూల్డు తెగవారుమాత్రమే) వేతనం రు. 110-180 వయస్సు 18-25 సంవత్సరాలు అర్హతలు. (1) కనీసం మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైనది (2) హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేస్తున్న అటార్నీ లేదా అడ్వొకేట్ ఆఫీసులో కనీసం రెండు సంవత్సరాల అనుభవం లేదా హైకోర్టు లేదా సుప్రీంకోర్టు లేదా సుప్రీంకోర్టులో రెండు సంవత్సరాల అనుభవం (3) సుప్రీంకోర్టు లేదా హైకోర్టులో లిటిగేషన్‌కు సంబంధించిన వ్యవహారాలు తెలిసి వుండాలి దీనికి సంబంధించిన విషయాలపై కోర్టులకు హాజరయ్యే అడ్వొకేట్‌లకు అవసరమైన సహాయం అందచేయగలిగి వుండాలి (4) వికలురుకు 30 ఏండ్లు ఇంగ్లీషు టైపు చేయగల అర్హత కలిగి వుండాలి లాలో డిగ్రీ వాంఛనీయం ఎనిచేయు స్థలం కలకత్తా

పోట షెడ్యూల్డు తెగకుచెందిన వారు లభ్యంకాని పక్షంలో పైవారిలో ఒక పోస్టును షెడ్యూల్డు కులాల లేదా షెడ్యూల్డు కాని కులాలకు చెందినవారిని భర్తీ చేయటం జరుగుతుంది.

భారత భూగర్భ సర్వే శాఖ, నాగ్పూర్.

3 14 మంది సర్వేయర్లు (జూనియర్) (ఇందులో నాలుగు షెడ్యూల్డు కులాలు, రెండు షెడ్యూల్డు తెగల, ఒకటి మాజీ సైనికులకు) వేతనం. రు 100-240 వయస్సు 18 25 సంవత్సరాలు అర్హతలు: (1) సర్వే చేయ అర్హతగల గుర్తింపు పొందిన సర్టిఫికేట్ వుండాలి (మెట్రిక్యులేషన్ తరువాత రెండు సంవత్సరాల కోర్సు) (2) సర్వేలో ఒక సంవత్సరం అనుభవం లేదా డిమోబిలైజ్, కంటూర్ మాపింగ్ తదితర వాటిని వినియోగించగల అనుభవం వుండి సర్వేలో డిప్లొమా కలిగి వుండాలి

ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ సిన్టమ్స్, సికింద్రాబాదు-15

4 ఒక టెక్నికల్ సూపర్వయిజరు గ్రేడ్ III (షెడ్యూల్డు తెగలవారికి) వేతనం: రు 110 240 డిప్లొమా హోల్డర్లకు, మరియు రు. 100-240 పట్టభద్రులకు వయస్సు 18-33 సంవత్సరాలు అర్హతలు (1) ఎలక్ట్రికల్/మెకానికల్/ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా, లేదా సివిల్ కెమిస్ట్రీ మేజర్ మెటల్స్‌లు అప్లనలర్ సైన్స్‌లో డిగ్రీ

ప్రకాశన్ విభాగ్, సూచనా మరియు ప్రసారన్ మంత్రాలయ న్యూఢిల్లీ

5 ఇద్దరు సర్వే అసిస్టెంటులు వేతనం రు 210 420 వయస్సు పరిధిలో చేరే కాలంనాటికి 30 సంవత్సరాల లోపు ఉండాలి అర్హతలు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైనది ప్రదర్శనలు, యితర ప్రచార సాహిత్యం అమ్మకం ప్రదర్శనలో ఏదైనా ప్రదర్శన లేదా వాణిజ్య ప్రదర్శన సంస్థలో మూడు సంవత్సరాల అనుభవం ఇంగ్లీషు, హిందీ అనర్గళంగా మాట్లాడగలిగి వుండాలి డిగ్రీ వాంఛనీయం

డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం, న్యూఢిల్లీ

6 ఇన్వెస్టిగేటర్లు (మెకానికల్, ఎంక్వైరీస్, కెమికల్స్, హోసైరీ, గ్లాస్ అండ్ సిరామిక్స్, ఎలక్ట్రికల్, మెటలర్జీ, లెదర్ అండ్ ఫుట్‌వేర్, మెటల్ ఫినిషింగ్) వేతనం: రు 210 420 వయస్సు: 20-30 సంవత్సరాలు అర్హతలు, ఇన్వెస్టిగేటర్లకు (మెకానిక్) (1) మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా, 2) డిప్లొమాహోల్డరైతే ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవంవుండాలి ఎలక్ట్రికల్ కోర్సు: (1) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా (2) డిప్లొమా హోల్డరైతే ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవం ఎలక్ట్రానిక్స్ కోర్సు (1) ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ/డిప్లొమా లేదా దానికి సమానమైనది (11) డిప్లొమా హోల్డరైన వక్షంలో తేలిక రకమైన ఎలక్ట్రానిక్స్ యంత్రాలు మరియు పరికరాలు/రేడియోలు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో మూడు సంవత్సరాల అనుభవం మెటలర్జీకోర్సుకు (1) మెటలర్జీలో డిగ్రీ/డిప్లొమా లేదా దానికి సమానమైనది డిప్లొమా హోల్డరైన వక్షంలో పాండ్రిసని/హీట్ ట్రీట్‌మెంటులో దాదాపు ఒక సంవత్సరం పని అనుభవం కెమికల్ కోర్సుకు: కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేదా కెమికల్ ఇంజనీరింగ్‌లో ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ డిగ్రీ, లేదా దానికి సమానమైన యితర డిగ్రీతోపాటు డ్రగ్స్, ఫార్మాస్యూటికల్, ఫైన్ కెమికల్, సెయింట్సు మరియు వార్నిష్, ఆయిల్స్ ఫ్యాట్స్ మరియు ఎబ్బులు అగ్గిపెట్టెలు, రబ్బరు మరియు ప్లాస్టిక్స్, డైస్టఫ్స్ ఆర్గానిక్ కెమికల్స్ లేదా యితర సంబంధమైన వృత్తిలో అనుభవం లెదర్ మరియు ఫుట్ వేర్ కోర్సు లెదర్ / ఫుట్‌వేరీలో డిగ్రీ / డిప్లొమా టెక్నాలజీతోపాటు దర్శనపరిశోధన మరియు ఫుట్ వేర్) / ఫ్యాక్టరీ వస్తువులు తత్సంబంధమైన తయారీలో అనుభవం. గ్లాస్ మరియు సిరమిక్స్ కోర్సు గ్లాస్/సిరమిక్స్‌లో డిగ్రీ/డిప్లొమా లేదా దాని సమానమైనది మరియు గ్లాస్, గ్లాస్ వేర్, టేబుల్ గ్లాస్‌వేర్, మరియు తత్సంబంధమైన ఉత్పత్తులు/ పాటరీ, పోర్సిలిన్, ఇన్సులేటర్స్ క్రోకరీ మరియు యితర సిరమిక్ వేర్స్, మెటల్ ఫినిషింగ్ కోర్సు కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేదా దానికి సమానమైనది మరియు ప్లేటింగ్ యింస్ట్రీలో రికెల్, కాపర్, క్రోమియం, సిల్వర్ మరియు కాడ్మియం/ఎనోడైసింగ్, ప్లేటింగ్‌అనుభవం

హోజైరీకోర్సుకు: టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిగ్రీ/ డిప్లొమా లేదాహోజైరీ టెక్నాలజీ లేదా దానికి సమానమైనది (11) డిప్లొమా హోల్డర్లయితే హోజైరీ తయారీలో ఒక సంవత్సరం అనుభవం

జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మద్రాసు-4

7. ఒక రైడ్రెడిరుడ్ వేతనం: రు 210 42 వయస్సు 25 సంవత్సరాల లోపు. అర్హతలు (1) డ్యాయుర్స్ డిగ్రీ (11) లైడ్రెడిరుడ్ సర్టిఫికేట్ డిగ్రీ లేదా డిప్లొమా (111) ఇంగ్లీషులోదాదాపు కనీసం ఒక హోదరన్ యూరోపియన్ భాషలో విషయ నిర్వహణకు అవసరమైన మేరకు వ్రాయడం వాంఛనీయం హోదరన్ సైంటిఫిక్ లైబ్రరీ సూపర్వయిజరు జరి వర్కులో ప్రాక్టికల్ అనుభవం

పోర్టుహెల్త్ ఆర్గనైజేషన్, బొంబాయి-1

8 ఒకరేడియోగ్రాఫర్: (షెడ్యూల్డు తెగలకు) వేతనం: రు 100-300 వయస్సు 25 సంవత్సరాలలోపు అర్హతలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైంది (11) గుర్తింపుపొందిన సంస్థనుండి రేడియోలజీలో కనీసంఒక సంవత్సరపుడిప్లొమాతోపాటు సర్టిఫికెట్ (111) ఒకసంవత్సరం అనుభవం వాంఛనీయం

డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్స్, న్యూఢిల్లీ

9 ఒక ఇన్ఫర్మేషన్ అసిస్టెంటు వేతనం రు. 210-425 వయస్సు 22-30 సంవత్సరాలు అర్హతలు: (1) హిందీ ఆప్షనల్ సబ్జెక్టుగానూ, ఇంగ్లీషు కంపల్సరీ సబ్జెక్టుగానూ గల డిగ్రీ (11) పరకమైన హిందీలో వ్యాసాలు వ్రాయగలగాలి వాంఛనీయం (1) ప్రచురణల అమ్మకం చేయటంలోనూ, వాటిని రూపొందించటం తెలిసి వుండాలి (11) గ్రామీణ ఎస్టిమేట్లు, సమస్యలు తెలిసి వుండాలి

సర్వే ఆఫ్ ప్రింటింగ్ ఇన్‌స్టిట్యూట్ హైద్రాబాదు

10 ఒక మెకానిక్ విద్యుత్ వేతనం రు. 20-280 వయస్సు 1 1 73 నాటికి 18 28 సంవత్సరాలు వుండాలి అర్హతలు ఐ సి ఇంజన్లు వివిధభాగాలను ఎరిచేయుండగల అనుభవం వుండాలి పెట్రోలు డీజిల్ ఇంజన్లు గేర్‌బాక్స్, క్లచ్, మిగతా విడిభాగాలను ఒకచోట చేయగలిగి వుండాలి మెకానికల్‌యం టిప్రింటింగ్‌మరియుప్రచురణ లేదా పేడుగాంచిన ప్రైవేట్ వర్క్‌షాప్‌లో యం టి రిపేయర్స్‌లో కనీసం ఐదు సంవత్సరాల అనుభవం వుండాలి. ఐదు టన్నుల ఐదవ మోయగల అన్ని రకాల వాహనాలను నడుపగలగాలి ఐదవైన వాహనాలను నడపటానికి అవసరమైన లైసెన్సు వుండాలి పర్వత ప్రాంతాల్లో నడుపగల లైసెన్సుగల వారికి ప్రాధాన్యత వుంటుంది హిందీ పరిజ్ఞానం వాంఛనీయం

డైరెక్టోరేటు జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్, న్యూఢిల్లీ

11 గ్రేడ్ I మెకానిక్ ఒకరు (షెడ్యూలు కులాలకు) వేతనం రు 150-260 వయస్సు 18-30 సంవత్సరాలు. అర్హతలు (1) మెట్రిక్ లేదా సమానమైన పరీక్ష (11) ఇంజనీరింగ్ వృత్తిలో రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వంకాని యిచ్చిన క్రాఫ్ట్‌మన్‌షిప్‌లో సర్టిఫికేట్. (111) గుర్తింపబడిన వృత్తిలో మూడు సంవత్సరాల అనుభవం (ఒకటి రెండు సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం కలిగి, నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్టు కలిగిన అప్రెంటిస్ షిప్ కోర్సు, అనుభవం కలిగి మొత్తం 5 సంవత్సరాలు పున్న వ్యక్తులు అర్హులు)

పెలాజిక్ ఫిషరీ ప్రాజెక్టు కొచ్చిన్-16

12 ఒకమేట్. వేతనం: రు 470-680 రు వయస్సు: 30 సంవత్సరాలలోపు. అర్హతలు రెండవ వాడుగా కాంపిటెన్సీ సర్టిఫికెట్టు కంగి వుండడం వాంఛనీయం సర్టిఫైడ్ బోసన్‌గా చేసిన పట్టే నావలో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి

13 బోసన్ (ఒకడు) షెడ్యూల్డు కులం/తెగ అభ్యర్థి) వేతనం రు 300 300 వయస్సు 30 సంవత్సరాలు అర్హతలు (1) మెట్రిక్యులేషన్ లేదా దానితో సమానమైన పరీక్ష ఫిషింగ్ వెసల్‌లో రెండవవాడుగా మర్చెంట్ షిప్ రెగ్లెన్ డిపార్టుమెంటుచే యివ్వబడిన కాంపిటెన్సీ సర్టిఫికెట్టు (11) బోసన్‌గానాని, లేక ఎసింగ్‌లో సెకండు హాండుగా ఒక సంవత్సరం అనుభవం

లోహోల ఇన్‌స్పెక్టరేట్, మురాద్‌నగర్

14. ఇద్దరు సూపర్ వైజర్లు (టెక్నికల్) గ్రేడ్ III (షెడ్యూల్డు జాతికి) వేతనం డిప్లొమా హోల్డర్లకు వేతనం రు 175-240 ఇతరులకు రు 150-240 వయస్సు 18 30 సంవత్సరాలు అర్హతలు ఫిజిక్స్ కెమిస్ట్రీ, మెటలర్జీ లో బి యస్ సి

15 ఒక జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు గ్రేడ్ II (షెడ్యూల్డు జాతికి) వేతనం రు 150-310 వయస్సు 18-30 సంవత్సరాలు అర్హతలు: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెటిక్స్‌లో బి యస్సి

డైరెక్టోరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్, అండ్ విజువల్ పబ్లిసిటీ, న్యూఢిల్లీ

16 ఒక జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటరు, (షెడ్యూల్డు కులానికి) కాంట్రాక్టు ప్రాతిపదికపై నియామకం వేతనం రు 150-300 వయస్సు 30 సంవత్సరాలలోపు అర్హతలు (1) హిందీఅదిమాన భాషగా డిగ్రీ (II) ఇంగ్లీషు నుండి హిందీలోకి హిందీనుండి ఇంగ్లీషులోకి అనువాదం చేయగల రెండు సంవత్సరాల అనుభవం వుండాలి హిందీ టైపు రైటింగ్ తెలిసివుండడం వాంఛనీయం

17 ఒక జూనియర్ టెక్నికల్ అసిస్టెంటు (సిల్కు స్క్రీన్ ప్రింటింగ్) వయస్సు 30 సంవత్సరాలు వేతనం. రు 210 420 అర్హతలు సిల్కుస్క్రీన్ ప్రింటింగ్ ఒక అంశంగా పెయింటింగ్ వొకేషనల్‌లో ఐ టి ఐ, సర్టిఫికెట్టు కలిగి ప్రభుత్వ ఎడ్వర్టయిజ్‌మెంటులో గాని లేక ఎస్టాబ్లిషుమెంటు సర్టిఫికెట్ సంస్థలోగాని సిల్కు స్క్రీన్ ప్రింటింగ్‌లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి, లేక ప్రభుత్వ ఎడ్వర్టయిజ్‌మెంటులోగాని ఎస్టాబ్లిషుమెంటులోగాని సిల్కు స్క్రీన్ ప్రింటింగ్‌లో కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి హిందీ తెలిసి వుండుట వాంఛనీయం

18 ఒక జూనియర్ టెక్నికల్ అసిస్టెంటు: (ఫ్రేమింగ్ కనీసం) (కేవలం కాంట్రాక్టు ప్రాతిపదికపై మాత్రమే నియమింపబడతాడు) వేతనం రు 210 420. వయస్సు: 30 సంవత్సరాల లోపు. అర్హతలు కార్పెంటరీ/పాటరన్ మేకింగ్‌లో ఐ టి ఐ సర్టిఫికెట్టు వుండి ప్రభుత్వ ప్రదర్శన సంస్థలో కాని, లేక ప్రతిష్ఠకలిగిన ప్రైవేటు ఎడ్వర్టయిజ్‌మెంట్ సంస్థలో కాని కర్ర, లోహపు ఫ్రేమింగ్ పనిలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి లేక ప్రభుత్వ ప్రదర్శనసంస్థలో కాని లేక ప్రతిష్ఠగల ప్రైవేటు ఎడ్వర్టయిజ్‌మెంట్ సంస్థలో కాని, కర్ర లోహపు ఫ్రేమింగ్ పనిలో ఐదు సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి హిందీ పరిజ్ఞానం కలిగి వుండడం వాంఛనీయం

అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్‌లో రీజనల్ డైరెక్టోరేట్, కాన్పూరు

19 ఒక సర్వేయరు (హోటల్ అండ్ కేటరింగ్) (షెడ్యూల్డు జాతికి) వేతనం రు 320-480 వయస్సు: 30 సంవత్సరాలలోపు అర్హతలు. (1) మెట్రిక్యులేషన్, (11) హోటల్ కేటరింగ్ టెక్నాలజీలో కనీసం డిప్లొమా కలిగి వుండాలి కొంత ప్రాక్టికల్ అనుభవం కలిగి వుండడం వాంఛనీయం

ఫీల్డు లేబొరేటరీ, లేడ్‌పూర్

20 ఆరుగురు సీనియరు, జూనియరు అసిస్టెంట్లు, (ఒకటి షెడ్యూల్డు తరగతికి, సీనియర్ సైంటిఫిక్, అసిస్టెంటుకు వేతనం: రు 320-575, జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటుకు రు, 210-420, వయస్సు 18-30 సంవత్సరాలు అర్హతలు ఎం ఎస్ సి పి జి డిప్లొమా/ మైక్రోబయాలజీ/ ఫిజిక్స్ బయోకెమిస్ట్రీ/ మాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ ఆపరేషనల్ రీసెర్చి లేక బి యస్ సి ఫిజియాలజీ/ మైక్రోబయాలజీ/ ఫిజిక్స్/బయో కెమిస్ట్రీ / మాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ ఆపరేషనల్ రీసెర్చి రీసెర్చిలోనూ లేక టీచింగ్‌లో సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు అయితే నాలుగు సంవత్సరాల అనుభవం రీసెర్చిలో జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటులైతే రెండు సంవత్సరాల అనుభవం

**సెక్రటరీ, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (ఆర్డినెన్స్ ఫాక్టరీ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీ







షటిల్ బాడ్మింటన్ పోటీల ఫలితాలు

విజయవాడ, డిసెంబరు 17

రాజమండ్రి పేపర్‌మిల్స్‌కు చెందిన శ్రీ యస్ కె బోత్రా స్మారక ఆంధ్ర బాడ్మింటన్ (షటిల్) టోర్నమెంట్ ఫైనల్స్ ఇందు పాల్గొంటాయి

ఎజి అండ్ యస్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీ రంజన్‌రాయ్ సింగిల్స్‌లో రన్నర్‌గా నిలిచారు

ఫైనల్స్‌లో ఇరు పోటీల ఫలితాలు యిలావున్నాయి ఎనిమిదవ ర్యాంకు డాక్టర్ పై ఆర్ ప్రసాద్ డాక్టరు పి హరినాథ ప్రసాద్ (రాకినాడ)లు. గుంటూరుకు చెందిన రవి నుమిలార్, డాక్టర్ ఎ ప్రభాకర్‌లను ఓడించారు

లేడీస్ సింగిల్స్ కుమారి టి అష 12-11 5-11, 11-7 స్కోరుతో టి. మాంచాలను ఓడించారు లేడీస్ డబుల్స్ కుమారి టి అష, శ్రీమతి యం బజాకోలు కుమారి వై రమాదేవి శ్రీమతి యం కుసుమగ్రత్నం 15-14 15 తేడా ఓడించారు

మిక్స్‌డ్ డబుల్స్ టి అష రవి నుకుమార్‌లు రంజన్‌రాయ్ సూర్యదానులను ఓడించారు

బాయిస్ సింగిల్స్ రంజన్‌రాయ్ 10-11, 15-4 స్కోరుతో శ్యామ్‌సుందర్‌పై గెలుపొందారు

బాయిస్ డబుల్స్ రంజన్‌రాయ్ శ్యామ్‌సుందర్‌లు ప్రసాదరెడ్డి, నానీంపై గెలుపొందారు

గర్ల్స్ సింగిల్స్ రాజమండ్రికి చెందిన కె పద్మజ, గుంటూరు మహిళా కళాశాలకు చెందిన వై రమాదేవిని ఓడించారు

గర్ల్స్ డబుల్స్ కుమారి వై రమాదేవి, కుమారి స్వరూప్‌లు కుమారి సూర్యభాను ఇ ఇందిరలను ఓడించారు

వెటరన్స్ సింగిల్స్ అనంతపూర్ క్లబ్‌కు చెందిన శ్రీ ఎ నాగిరెడ్డి కర్నూలు క్లబ్‌కు చెందిన శ్రీ కె ఎస్ ఎస్ రెడ్డిలను ఓడించారు

వెటరన్స్ డబుల్స్ శ్రీ కె యస్ యస్ రెడ్డి డాక్టర్ యస్ కె ముఖర్జీలు శ్రీ సి నాగిరెడ్డి శ్రీ టి జి నుబ్బయ్యలను ఓడించారు

రాయ్ ప్రతిభ

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 16సంవత్సరాల రంజన్‌రాయ్ డాబుల సింగిల్స్, డబుల్స్ పురుషుల సింగిల్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్స్‌కు చేరుకున్నాడు డాబుల సింగిల్స్ డబుల్స్ ఛాంపియన్‌షిప్ సాధించాడు

సభలు - సమావేశాలు

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 23 24 తేదీలలో ఖమ్మంలోని మార్క్స్ భవనంలో జరుగుతుంది 23వ తేదీ ఉదయం 12 గంటలకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమిల్లి నిర్మలప్రసాద్ రాజకీయ పరిస్థితిపై నివేదిక యిస్తారు

గుంటూరులో నాటికల పోటీలు

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన

గుంటూరు డిసెంబరు 18

రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన నాటికల పోటీలు గుంటూరు భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఈ నెల 14 వ తేదీ సాయంత్రం ప్రారంభమయ్యాయి ఎనిమిది క్లబ్‌వు పాల్గొన్నాయి శ్రీ యమ్ సి, వి అనంత అధ్యక్షత వహించారు

పోటీలను శ్రీ అనుపమా పిక్చర్స్ దర్శక నిర్మాత శ్రీ కె విశ్వనాథ్ ప్రారంభించారు

క్లబ్ కార్యదర్శి శ్రీ పి జియ్యర్ ప్రారంభంలో కార్యదర్శి నివేదికను చదివారు

ప్రముఖ సినీ నటులు శ్రీ కె జగ్గయ్య మాట్లాడుతూ, ఆర్ టి ఆర్ సి వుద్యోగుల కళాత్మక శక్తిని అభినందిస్తూ కళ కేవలం ఆనందంకొరకే అను వారిని నిజంకాదని సామాజిక అభ్యుదయం కళల ద్వారానే సాధించవచ్చు సాధ్యమని పేర్కొని కళాత్మక విలువలను పెంపొందించుకొనటం నిరంతర కృషి, దీక్షవల్లనే సాధ్యమని అన్నారు

శ్రీ వల్లం నరసింహారావు మాట్లాడుతూ పోటీలలో బహుమతుల కొరకు కాక్షతయం ఉండరాదు, ప్రతిభ శక్తులను పెంపొందించుకొనుటలో కృషి చేయాలని అన్నారు

ఆర్ టి ఆర్ సి సంస్థలో పనిచేయుచున్నందిరోత్రపతిపాత్రతనుపోషించగలప్రతిభావంతులున్నారని అంటూ వారిలో కొందరుఅనుపమా పిక్చర్స్ వారు నిర్మిస్తున్న భూమి కోసం చిత్రంలో ప్రతిభావంతంగా నటిస్తున్నారని ప్రశంసించారు

భూమికోసం చిత్రంలో నాయిక పాత్రను నటిస్తున్న నూతనతారి కుమారి కె యస్ ప్రభ సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా స్వాంగ సుందరంగా ప్రదర్శించిన సావనీర్‌ను ఆవిష్కరించారు

రీజినల్ మేనేజర్ శ్రీ పి. వి కృష్ణయ్య వందన సమర్పణ చేసిన తర్వాత నాటికల పోటీలు ప్రారంభమయ్యాయి

శ్రీ విభాగం హైదరాబాద్ సిటీ డివిజన్‌వారు 'స్వయంకృతం' అను నాటికను, పశ్చిమగోదావరి డివిజన్‌వారు అనివార" అను నాటికమరునవత్తరంగా ప్రదర్శించారు

ఇది సందర్భంగా అటంపోటీలు శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్నాయి (వి. వి)

తప్పక చూడండి!
పసి హృదయాలు
నిర్మాత యండమూరి కాళీదాసరావు

శ్రద్ధాంజలి

మా బోటి అనేకమందికి పూజ్యురాలైన ఆదర్శగృహిణి శ్రీమతి

గ్రంధి సత్యవతమ్మగారు

(శ్రీ జి కామరాజుగారి సతీమణి)

8-12-73 వ తేదీ ఎరమవ దిందారు వారిఆత్మకు శాంతిని ప్రసాదించవలని భగవంతుని ప్రార్థిస్తూఉన్నాము వారికుటుంబానికి మా గాఢసంతాపాన్ని తెలుపుకుంటున్నాము ఇట్లు,

పయిడిమర్రి,
శ్రీ మహేశ్వరిమూవీస్,
మద్రాసు

అందమయిన అచ్చు పనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
విజయవాడ - 4
ఫోన్: 75802

ఒక క్రొత్తరకపు అద్భుతమైన
ఆర్గానోఫాస్‌ఫేటిక్ పురుగుల మందు
హెగ్‌సిన్‌ఫాస్-20% E.C.
ఇతర ఫాస్‌ఫేటిక్ పురుగుల మందులను ఉపయోగించుటను మార్చుకొనండి.
హెగ్‌సిన్‌ఫాస్‌ను ఉపయోగించండి.



ఎందుకనగా ఇది మిక్కిలి శక్తివంతమైనదియు పలురకములైన పురుగులను నాశనముచేయును శక్తివంతమై పనిచేయుచున్నది దీనిని ఉపయోగించుటవలన మీరు అసంతృప్తిపడరు. దీనిని మీరు మిక్కిలి ఆశతో కోరెదరు అన్ని పైర్లరకములకు ప్రత్యేకముగా
ప్రత్తి
వరిపైరు
పండ్ల రకములు
అన్ని రకములైన పురుగుల మూలమున కలుగు ఆపదలను నిర్మూలించుచున్నది

మీకు కావలసినది కొనుటకు ముందుకు రండి

SUBHODAYA

HEXAMAR

తయారుచేయువారు
భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రయివేట్ లిమిటెడ్.
హెక్సామార్ హవుస్, 1074, టి. హెచ్. రోడ్, మద్రాసు-19
హెడ్ ఆఫీసు: హెక్సామార్ హవుస్, బొంబాయి-25

బ్రాంచీ గుంటూరు-4 - రైయిచూరు
క్రింది విలాసములోకూడా దొరకును
M/S. అన్‌బిన్‌వాల్ & కంపెనీ లిమిటెడ్
కార్పి, కళ్ళికోట, అరైపుత్తై, తిరువనంతపురము

శ్రద్ధాంజలి

మా ప్రియతమ యజమానురాలు (డైరెక్టర్ పూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్) శ్రీ గ్రంధి కామరాజుగారి సహధర్మచారిణి శ్రీమతి గ్రంధి సత్యవతిగారు ది 8-12-73 న వారి కుటుంబ సభ్యులను దుఃఖసాగరములో వదిలి స్వర్గస్థులైనారు వారి కుటుంబ సభ్యులతోపాటు పిదారాన్ని మేము కూడా పాలు పంచుకొంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాము ఇట్లు

పూర్ణా పిక్చర్స్ స్టాఫ్ - విజయవాడ

శ్రద్ధాంజలి

మా ప్రియతమ యజమానురాలు (డైరెక్టర్ పూర్ణా కన్సరన్స్) శ్రీ గ్రంధి కామరాజుగారి సహధర్మచారిణి శ్రీమతి గ్రంధి సత్యవతిగారు ది 8-12-73 న వారి కుటుంబ సభ్యులను దుఃఖసాగరములో వదిలి స్వర్గస్థులైనారు వారి కుటుంబ సభ్యులతోపాటు పిదారాన్ని మేము కూడా పాలు పంచుకొంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాము ఇట్లు

ఊర్వశి, మేనక థియేటర్స్ స్టాఫ్ - విజయవాడ

అమృతాంజనం

తలనొప్పి, బలుపు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది
కాపులు కండరాల నొప్పి, పట్టునొప్పి, తలనొప్పి, బలుపులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి బాధగా వున్నదోట అమృతాంజనం రాయండి తక్షణం బాధ మాయమవుతుంది అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదా చేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది
అమృతాంజనంలో 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్
AM/7578

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి; టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్, అనంతపూర్ వారి కార్యాలయము

టి ఓ టెండరు నోటీసు

నెం. 3472 యం. తేదీ 3-12-1973

ఈక్రింద తెలియజేయబడిన పనులు చేయుటకు రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి (జి ఓ యం యస్ నెం 1077 తేది 10-7-19667 ప్రకారం రిజిస్టరైనవారు) విడిగా సీలుచేసిన టెండర్లు ఫారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి, టి బి పి హెచ్ యల్ సి సర్కిల్ వారిచే 11-1-1974 సాయంత్రం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రూపాయలలో	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఇయండి ఈ క్రింద నీయబడిన హెడ్ లకు జమకట్టవలసిన ఆఫీసర్ పేరు	టెండరు షెడ్యూళ్ళకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేదీ	షెడ్యూళ్ళు సప్లయి ప్రారంభమగు తేదీ	పని పూర్తి చేయవలసిన కాలం	టెండరు పెట్టుటకు అర్హత గల్గిన క్లాసు కాంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7	8	9
1)	అలూరు సబ్ డ్రాంచి కెనాల్‌కు 28 218 కి. మీ వద్ద అండర్ టనెల్ నిర్మాణము	రు 3,800/-	రు పై 20-00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి గుంటూరు డ్రాంచి కెనాల్ డివిజన్ గుంటూరు	8-1-74	7-1-74 నుండి 8-1-74	6 నెలలు	క్లాసు I, II, III సివిల్ కాంట్రాక్టర్లు

2) టెండర్లు 11-1-1974 న సాయంత్రం గం 3 10 ని లకు తెరువబడును అప్పుడు టెండరుదార్లు లేక వారి ఏజెంట్లు హాజరుకావచ్చును

3) టెండర్లు నిర్ణీతపారంలో పెట్టాలి నిర్ణీత టెండరు ఫారములకొరకు పైన తెలిపిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదును "పి డబ్ల్యు III అకౌంట్ రెమిటెన్సెస్" హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి, గుంటూరు బ్రాంచ్ కెనాల్ డివిజన్, గుంటూరుపోస్టు వారి పేరు జమకట్టి ఆ రూపు దరఖాస్తును జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి టి బి పి హెచ్ యల్ సి సర్కిల్, అనంతపూర్ వారికి పైన తెలిపిన కాలంలో అందే పొందవచ్చును టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు

4) టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు అట్లు పోస్టులో కావలసినవారు వారి దరఖాస్తులో పోస్టుద్వారా అందుకుని వ్రాయాలి అట్లు పోస్టుద్వారా పంపమని వ్రాసిన వారు టెండరు షెడ్యూలు ఖరీదునకు అదనంగా రు 4.00 (నాలుగు రూపాయలు మాత్రం) చెల్లించాలి టెండరు డాక్యుమెంట్లు పోయినా లేక అలక్ష్యంగా చేరినా యీ క్రింది సంతకందారు బాధ్యులుకారు

5) పైన తెలియనరచబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌ను రెవెన్యూ డిపాజిట్స్ హెడ్‌కు జమకట్టి ఆ చెలాన్ రూపును టెండరుతో జతపరచి పంపాలి.

6) టెండరుదారు ఇన్‌కంటాక్స్ పెర్మనెంటు సర్టిఫికేట్‌ను టెండరుకు జతపరచి పంపాలి అట్లు పంపనిచో టెండర్లు నిరాకరించబడవచ్చును

7) ఎట్టికారణము తెలుపకనే టెండర్లు పాక్షికంగానగాని లేదా పూర్తిగానగాని నిరాకరించుటకు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారు కలిగి ఉన్నారు.

8) అతిలాషగల టెండరుదార్లు జి ఓ యం యస్ నెం 1047 తేది 10-7-1967 ప్రకారం కాంట్రాక్టర్‌గా రిజిష్టరైనట్లు రృవపత్రమును వారు టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపాలి.

(సం.) టి. నబిసాహెబ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు డి హెచ్ యల్. సి. సర్కిల్,
అనంతపూర్.

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామచంద్రారెడ్డి ముద్రణ: స్వర్ణాంధ్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R: No-1198/57